
# మహా పత్రిక



27-02-2026 వరంగల్




## హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా చాహత్ బాజ్ పాయ్

శుభాకాంక్షలు తెలిపిన మహా పత్రిక ప్రతినిధి ఈ. శ్రీనాథ్



### హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా
## బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ బదిలీ అయితే పండుగ చేసుకున్నారు

- ప్రజలకు దూరమైన మానుకోట కలెక్టర్ పై విమర్శలు
- బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిన పబ్లిక్
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ తీరు పై విమర్శల వీడ్కోలు

మహబూబాబాద్ జిల్లా పరిపాలనలో ప్రస్తుతం పనిచేసి బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ వ్యవహార శైలి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా ఫైళ్ల గుట్టలు పెరిగి పోయాయన్న విమర్శలు వినిపించగా, పాలన అంటే ప్రజలతో కలిసే వ్యవస్థ" అనే భావన ఆయన వద్ద కనిపించలేదని స్థానిక మేధావులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.







### ఉమ్మడి వరంగల్ జిల్లాలో
# ఐఏఎస్ అధికారుల భారీ బదిలీలు
## మూడు జిల్లాలకు కొత్త కలెక్టర్లు

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిపాలనలో సరికొత్త మార్పుల కు సర్కారు దిశానిర్దేశం చేసింది. ఒకేసారి ఐదుగురు ఐఎఎస్ లకు, మూడు జిల్లాల కలెక్టర్లకు స్థాన చలనం కలిగించింది. హన్మకొండ కలెక్టర్ స్నేహశబరీష్‌ను మానుకోట బదిలీచేయగా, గత కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన మానుకోట కలెక్టర్ బదిలీపై స్థానికులు బాణాసంచా కాల్చి సంతోషం చాటారు. ఇక వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు హన్మకొండ కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించి డబుల్ బాధ్యతలతో ఆమె పనితీరుపై విశ్వాసం ప్రదర్శించింది.

- మహా, వరంగల్ బ్యూరో

### కొత్త నియామకాలు-బదిలీల పట్టిక:

- స్నేహ శబరీష్ - హన్మకొండ కలెక్టర్ - మహబూబాబాద్ కలెక్టర్
- చాహత్ బాజ్ పాయ్ - హనుమకొండ కలెక్టర్ (గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు)
- సందీప్ కుమార్ ఝా - జనగామ కలెక్టర్
- చిత్ర మిశ్రా - ఏటూరునాగారం ఐటీడీఏ పీవో - కరీంనగర్ కలెక్టర్
- వైవీ గణేష్ - వరంగల్ లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్



# జనగామ జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా



**జనగామ మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా, జనగామ జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్గా పనిచేస్తున్న రిజ్వాన్ బాషా షేక్, ఐఏఎస్ (2017) జోగులాంబ గద్వాల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా ఉన్న సందీప్ కుమార్ ఝా, ఐఏఎస్ (2014) జనగామ జిల్లాకు నూతన కలెక్టర్ గా నియమితులయ్యారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీ పై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## మౌలిక సదుపాయాల పురోగతిపై అధికారులతో సమీక్ష

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పలు శాఖల అధికారులతో కలిసి సందర్శించి, పార్క్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పార్క్‌లో రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జ్, బ్రిడ్జ్ పనులు, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నుండి టెక్స్టైల్ పార్క్‌కు రహదారి మార్గం ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత, వేగం, సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తైతే పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మౌలిక సదుపాయాల అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

# టీజీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులు ఏప్రిల్ చివరి వరకు పొడిగింపు

**మహా వరంగల్ బ్యూరో:** టీజీ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణల పై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టియుడబ్ల్యూ జెఎఫ్ దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పుల పై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది.ఈ పిటిషన్‌లో, జీఓ 252 అలాగే సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ వాదనలను రికార్డు లోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాత కు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించ వచ్చని పేర్కొంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.



# జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో విషాదం

## రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లిన కారు డ్రైవర్ మృతి

**జనగామ మహా:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఓ కారు పల్టీలు కొట్టి సమీపంలోని రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లడంతో డ్రైవర్ మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలతో బయటపడ్డాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలో ప్రయాణిస్తున్న షిఫ్ట్ కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో కారు అద్దాలు పగలడంతో కారులో ఉన్న ధరావత్ చరణ్ (18) తీవ్రంగా గాయపడ్డాడు. అతను అపస్మారక స్థితిలోకి వెళ్లగా, వెంటనే స్పందించిన స్థానికులు అతన్ని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారు డ్రైవర్ భూక్య పవన్ ప్రమాదం అనంతరం కనిపించకపోవడంతో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం రిజర్వాయర్ లో పవన్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ఘటనతో పవన్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. దేశతండా పరిసర ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



# మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన

## మౌలిక సదుపాయాల పురోగతి పై అధికారులతో సమీక్ష

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పలు శాఖల అధికారులతో కలిసి సందర్శించి, పార్క్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్‌లో రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , బ్రిడ్జ్ పనులు, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నుండి టెక్స్టైల్ పార్క్‌కు రహదారి మార్గం ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత, వేగం, సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తైతే పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మౌలిక సదుపాయాల అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగాసంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జిల్లా పరిశ్రమల మేనేజర్ స్వామి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, నేషనల్ హైవేస్ అథారిటీ ప్రతినిధులు, తహసీల్దార్లు రాజ్‌కుమార్, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ ఎస్ ధర్మారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్

## విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం గీసుగొండ మండలంలోని ఎంపీపీఎస్ ధర్మారం పాఠశాలను సందర్శించారు.ఫౌండేషనల్ లీటరసీ , న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమం అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా 2 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గణిత పరీక్షను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను అంచనా వేస్తున్న విధానం పై వివరాలు తెలుసుకున్నారు.ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను ఆప్ లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అవసరమైన మూలాధార నైపుణ్యాలను పూర్తిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నేర్చుకునే ప్రక్రియను ఆసక్తికరంగా, ఫలప్రదంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం ట్రాక్ చేస్తూ, అవసరమైన అకాడమిక్ సహాయాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ మరియు ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు



# హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా చాహత్ బాజ్ పాయ్

## శుభాకాంక్షలు తెలిపిన మహా పత్రిక ప్రతినిధి ఈ. శ్రీనాథ్

**వరంగల్, హనుమకొండ మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 45 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముగ్గురు కలెక్టర్లకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు గ్రేటర్ వరంగల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న చాహత్ బాజ్ పాయ్ ని గురువారం నూతన హనుమకొండ కలెక్టర్ గా నియమించారు. కలెక్టర్ బాధ్యతలతో పాటు మున్సిపల్ కమిషనర్ గా నూ ఆమె అదనపు బాధ్యతలు కూడా నిర్వహించనున్నారు. గురువారం సాయంత్రం చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టరేట్ లో ఆమె ను మహా పత్రిక ప్రతినిధి ఈ. శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఎండి అయూబ్ తో పాటు పోలీస్ నిఘా పత్రిక స్టాఫ్ రిపోర్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- 50 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్‌ల పంపిణీ







**మహా వరంగల్ బ్యూరో:** మహిళలు ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.గురువారం ఎమ్మెల్యే రేవూరి జిల్లా కలెక్టర్ తో కలిసి జన్ పాక లోని గోల్డెన్ విల్లా రిసార్ట్ లో నిర్వహించిన ఇందిరమ్మ మైనార్టీస్ మహిళా శక్తి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం లో భాగం గా పరకాల నియోజకవర్గంలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేయడం జరిగిందని ఇందులో సంగెం, గీసుగొండ మండలాల్లోని, బల్దియా పరిధి లోని 16 ,17 డివిజన్ల కు చెందిన మొత్తం 50 మంది లబ్ధిదారులకు అందజేశామని, మహిళలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు కుట్టు యంత్రాలను సమర్థంగా వినియోగించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, జిల్లా లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం తో పాటు ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను అభ్యసించడం ద్వారా అధునాతన నైపుణ్యాలను పొంది ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, ఆర్డీవో సుమ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అడవి శేషు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని గురువారం సాయంకాలం ప్రముఖ సినీ నటుడు అడవి శేషు సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అడవి శేష్ కి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.






# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐఏఎస్ అధికారుల భారీ బదిలీలు

## మూడు జిల్లాలకు కొత్త కలెక్టర్లు

**మహా, వరంగల్ బ్యూరో:** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిపాలనలో సరికొత్త మార్పులకు సర్కారు దిశానిర్దేశం చేసింది. ఒకేసారి ఐదుగురు ఐఎఎస్ లకు, మూడు జిల్లాల కలెక్టర్లకు స్థాన చలనం కలిగించింది. హన్మకొండ కలెక్టర్ స్నేహశబరీష్ ను మానుకోట బదిలీచేయగా, గత కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన మానుకోట కలెక్టర్ బదిలీపై స్థానికులు బాణాసంచా కాల్చి సంతోషం చాటారు. ఇక వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు హన్మకొండ కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించి డబుల్ బాధ్యతలతో ఆమె పనితీరుపై విశ్వాసం ప్రదర్శించింది. జనగామ కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝూను నియమించగా, అక్కడి కలెక్టర్ ను గద్వాల బదిలీచేశారు. భారీ బదిలీలతో పాలనలో నవశకం కనపడనుంది. వరంగల్ కలెక్టర్ సత్యాశారద తన పనితీరుతో ప్రశంసలందుకుంటున్నారు.

# పెండింగ్ ఫైళ్లు ప్రజలకు దూరం అయిన పాలనకు నిదర్శనం

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ తీరుపై విమర్శల వీడ్కోలు

**మహా వరంగల్ బ్యూరో:** మహబూబాబాద్ జిల్లా పరిపాలనలో ప్రస్తుతం పనిచేసి బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ వ్యవహార శైలి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా ఫైళ్ల గుట్టలు పెరిగి పోయాయన్న విమర్శలు వినిపించగా, పాలన అంటే ప్రజలతో కలిసే వ్యవస్థ'' అనే భావన ఆయన వద్ద కనిపించలేదని స్థానిక మేధావులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ఫైళ్ల పాలనం ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం?

కలెక్టరేట్ లో పెండింగ్ ఫైల్స్ పెరుగుతూ ఉండటం, కోర్టు కేసుల్లో జడ్జిల మందలింపులు ఎదుర్కోవాల్సి రావడం వంటి అంశాలు కలెక్టర్ అద్వైత్ పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తాయి. అధికారిక వ్యవస్థలో సమయపాలన లేకపోవడం వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శకులు చెబుతున్నారు. "తక్షణ నిర్ణయాలు తీసుకోవాల్సిన చోట ఆలస్యం జిల్లా పాలనను బలహీనపరిచింది'' అన్న వ్యాఖ్యలు అప్పట్లో, ఇప్పట్లో వినిపించాయి.

### ప్రజలకు దూరమైన కలెక్టర్?

మేధావులు, జర్నలిస్టులు, కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులను పట్టించుకోరన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించాయి. ప్రజా వాణి కార్యక్రమం పేరుకే నిర్వహించబడిందని, ప్రజల ఫిర్యాదులపై సరైన మానిటరింగ్ లేకపోయిందని స్థానిక వర్గాలు విమర్శించాయి. "అన్ని తానే అన్నట్లుగా వ్యవహరించడం వల్ల పరిపాలన ఆయన చేతిలోనే నిలిచిపోయింది'' అనే అభిప్రాయం వ్యక్తమైంది.

### సమీక్షలు లేని సీజన్ం దిశా నిర్దేశం లేని శాఖలు

సీజన్ వైజ్ అధికారుల సమీక్షా సమావేశాలు లేకపోవడం వల్ల నీటి ప్రాజెక్టులు, రోడ్ సేఫ్టీ, భూసేకరణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకుండా పోయిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా భూసేకరణలో కలెక్టర్ గా ఆయన ప్రజల పక్షం నిలబడలేదన్న విమర్శలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా వినిపించాయి.

### 'తూ.. తూ.. మంత్రంగా జిల్లా పాలన

జిల్లా కలెక్టర్ అద్వైత్ పై ఎందరు విమర్శలు చేసిన పరిపాలనలో సమగ్ర దృష్టి లేకపోవడం వల్ల పనులు తాత్కాలికంగా సాగి ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శకులు పేర్కొన్నారు. ప్రజా సమావేశాలు లేకుండా, ప్రజలతో మమేకం కాకుండా సాగిన విధానం జిల్లా అభివృద్ధి వేగాన్ని తగ్గించిందని స్థానిక వర్గాలు అభిప్రాయపడ్డాయి.

### సమతుల్యత లేని పరిస్థితి

పరిపాలనలో ఉన్న ఒత్తిడులు, వ్యవస్థాపక పరిమితులు కొన్ని నిర్ణయాల పై ప్రభావం చూపి ఉండొచ్చని కొందరు అధికారులు సూచిస్తున్నారు. విమర్శలతో పాటు వాస్తవ పరిస్థితులను కూడా విశ్లేషించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏదైమైన ప్రజలతో జిల్లా కలెక్టర్ల తో దూరం పెరిగితే అధికారం బలహీనమవుతుంది. సమీక్షలు, సమావేశాలు, సమన్వయం, ఫీల్డ్ అడ్మినిస్ట్రేషన్ లేకపోతే కలెక్టర్ కార్యాలయం కాగితాల గుట్టగా మారుతుంది. మహబూబాబాద్ జిల్లా పాలన అనుభవం అదే చెప్పిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణలో పెరగనున్న వాహనాల ధరలు

## రవాణా శాఖ కీలక ఉత్తర్వులు

**మహా వరంగల్ బ్యూరో:** కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారికి షాక్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రహదారి భద్రత ను మెరుగు పరచాలనే లక్ష్యంతో కొత్త వాహనాల పై 'రహదారి భద్రత పన్ను' విధిస్తూ గురువారం రవాణా శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధన ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి అమలులోకి రానుంది. మారి 1వ తేదీ నుంచి కొనుగోలు చేసే వాహనాల పై ప్రభుత్వం రోడ్ సేఫ్టీ సెస్ వసూలు చేయనుంది. టూవీలర్లు, కార్లు, ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు, ఇతర నాన్- ట్రాన్స్పోర్ట్ వాహనాలపై ఈ పన్ను వర్తించనుంది. వాహన రకాన్ని బట్టి ద్విచక్ర వాహనా లకు రూ.2 వేలు, లైట్ మోటార్ వెహికిల్స్కు రూ.5 వేలు, ఇతర వాహ నాలకు రూ.10 వేల చొప్పున సెస్ విధించనున్నారు. కార్లు తేలికపాటి వాహనాల పరిధిలోకి రానుండగా. ఇతర వాహనాల పరిధిలోకి 4 నుంచి 7 సీట్ల సామర్థ్యం ఉన్న ప్రయాణికుల ఆటోలు వస్తాయి. వాహన రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈ పన్నును తప్పని సరిగా చెల్లించాల్సి ఉంటుందని రవాణా శాఖ స్పష్టం చేసింది. తాజా గా రోడ్ సేఫ్టీ సెస్ విధింపుతో రాష్ట్ర సర్కారుకు ఏడాదికి సుమారు రూ.270 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది.






# కలెక్టర్ బదిలీ అయితే పండుగ చేసుకున్నారు

**మహా వరంగల్ బ్యూరో:** మహబూబాబాద్ జిల్లా పరిపాలనలో ప్రస్తుతం పనిచేసి బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ వ్యవహార శైలి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా ఫైళ్ల గుట్టలు పెరిగి పోయాయన్న విమర్శలు వినిపించగా, పాలన అంటే ప్రజలతో కలిసే వ్యవస్థ'' అనే భావన ఆయన వద్ద కనిపించలేదని స్థానిక మేధావులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఫైళ్ల పాలనం ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం?

కలెక్టరేట్ లో పెండింగ్ ఫైల్స్ పెరుగుతూ ఉండటం, కోర్టు కేసుల్లో జడ్జిల మందలింపులు ఎదుర్కోవాల్సి రావడం వంటి అంశాలు కలెక్టర్ అద్వైత్ పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తాయి. అధికారిక వ్యవస్థలో సమయ పాలన లేకపోవడం వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శకులు చెబుతున్నారు. ''తక్షణ నిర్ణయాలు తీసుకోవాల్సిన చోట ఆలస్యం జిల్లా పాలనను బలహీనపరిచింది'' అన్న వ్యాఖ్యలు అప్పట్లో, ఇప్పట్లో వినిపించాయి.

## ప్రజలకు దూరమైన కలెక్టర్?




మేధావులు, జర్నలిస్టులు, కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులను పట్టించుకోరన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించాయి. ప్రజా వాణి కార్యక్రమం పేరుకే నిర్వహించబడిందని, ప్రజల ఫిర్యాదులపై సరైన మానిటరింగ్ లేకపోయిందని స్థానిక వర్గాలు విమర్శించాయి. ''అన్ని తానే అన్నట్లుగా వ్యవహరించడం వల్ల పరిపాలన ఆయన చేతిలోనే నిలిచిపోయింది'' అనే అభిప్రాయం వ్యక్తమైంది.

## సమీక్షలు లేని సీజన్ం దిశా నిర్దేశం లేని శాఖలు

సీజన్ వైజ్ అధికారుల సమీక్షా సమావేశాలు లేకపోవడం వల్ల నీటి ప్రాజెక్టులు, రోడ్ సేఫ్టీ, భూసేకరణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకుండా పోయిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా భూసేకరణలో కలెక్టర్ గా ఆయన ప్రజల పక్షం నిలబడలేదన్న విమర్శలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా వినిపించాయి.

## "తూ.. తూ.. మంత్రంగా జిల్లా పాలన"

జిల్లా కలెక్టర్ అద్వైత్ పై ఎందరు విమర్శలు చేసిన పరిపాలనలో సమగ్ర దృష్టి లేకపోవడం వల్ల పనులు తాత్కాలికంగా సాగి ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శకులు పేర్కొన్నారు. ప్రజా సమావేశాలు లేకుండా, ప్రజలతో మమేకం కాకుండా సాగిన విధానం జిల్లా అభివృద్ధి వేగాన్ని తగ్గించిందని స్థానిక వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## సమతుల్యత లేని పరిస్థితి

పరిపాలనలో ఉన్న ఒత్తిడులు, వ్యవస్థాపక పరిమితులు కొన్ని నిర్ణయాల పై ప్రభావం చూపి ఉండొచ్చని కొందరు అధికారులు సూచిస్తున్నారు. విమర్శలతో పాటు వాస్తవ పరిస్థితులను కూడా విశ్లేషించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏదైమైన ప్రజలతో జిల్లా కలెక్టర్ల తో దూరం పెరిగితే అధికారం బలహీనమవుతుంది. సమీక్షలు, సమావేశాలు, సమన్వయం, ఫీల్డ్ అడ్మినిస్ట్రేషన్ లేకపోతే కలెక్టర్ కార్యాలయం కాగితాల గుట్టగా మారుతుంది. మహబూబాబాద్ జిల్లా పాలన అనుభవం అదే చెప్పిందని విశ్లేషకులు భావిస్తున్నారు.